

4లో

జిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తిని
# కలిసిన న్యాయవాదులు

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం 27, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

ఏండ్లు గడిచినా కేసీఆర్ హామీలు
# అమలు కావు

ముదిగొండ మండల పర్యటనలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- మేడేపల్లిలో వరి, మామిడి, మొక్కజొన్న పంటల పరిశీలన
- అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్
- మాదాపురం, యడవల్లి గ్రామాల్లోని పలు బాధిత కుటుంబాలకు పరామర్శ
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న గ్రామదీపికలకు సంఘీభావం



ముదిగొండ, ఏప్రిల్ 26-కెరటం న్యూస్

రోజులు.. వారాలు.. నెలలు కాదు.. సంవత్సరాలు గడిచినా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కావని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగు లేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు. ముదిగొండ మండల పర్యటనలో భాగంగా మేడేపల్లి గ్రామంలోని వరి, మామిడి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సంద ర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనకల్ మండలంలో సీఎం కేసీఆర్ పర్యటించినప్పుడు గంటల వ్యవధిలో రైతులకు ఇస్తానన్న నష్టపరిహారం 45 రోజులు గడిచినా నేటికీ అందలేదన్నారు. సంవత్సరాలు గడిచినా ఆయన హామీలు అమలు కావని కేసీఆర్ ను విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రైతుల ఉసురు తప్పకుండా సీఎంకు, ఆ యన ప్రభుత్వానికి తగులుతుందని పేర్కొన్నారు.





మిగతా 2లో..



మీ ప్రకటనలకు
# బెదరం..

- ముస్లిం రిజర్వేషన్లు సమాప్త్ అనే హక్కు మీకెక్కడిది..
- డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని తిరస్కరిస్తారా
- ముస్లిం రిజర్వేషన్ తొలగింపు ప్రకటనలకు బెదరం
- 2023 ఎన్నికల్లో తెలంగాణలో వాడిపోనున్న కమలం

ఖమ్మం టౌన్-ఏప్రిల్ 26-కెరటం న్యూస్ :

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కలిపిస్తే ముస్లింలకు ఉన్న రిజర్వేషన్లను సమాప్తం చేస్తామని చెప్పడం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరచడమేనని భారత రాష్ట్ర సమితి ముస్లిం మైనార్టీ ప్రజాప్రతినిధులు మిగతా 2లో..

భూ సేకరణ ప్రక్రియ
# వేగవంతం చేయాలి: కలెక్టర్

2లో

నిర్దేశిత ఎన్నికల పనులు
# సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్..

ఖమ్మం, ఏప్రిల్ 26-కెరటం న్యూస్:

ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తూ, సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవి కిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో ఎఫ్ఎల్‌సి, ఓటర్ జాబితాలో పిఈటీ తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల



ప్రకారం, నిర్దేశించిన నమూనాలో 3 రోజుల్లో పంపాలని తెలిపారు. జూన్ మాసంలో ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్.ఎల్.సి. మిగతా 2లో..

## ఏండ్లు గడిచినా కేసీఆర్ హామీలు

# అమలు కావు

(మొదటిపేజీ తరువాయి..)

అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట తమ డిమాండ్లను పరిష్కారించాలని గత పదిరోజులుగా గ్రామదీపికలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. మాదాపురం, యడవల్లి గ్రామాల్లోనూ పొంగులేటి పర్యటించి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డాక్టర్ కోటా రాంబాబు, దేవరపల్లి అనంతరెడ్డి, బత్తుల వెంకట్రావు, చావగాని వెంకన్న ప్రసాద్, జూలకంటి సంజీవరెడ్డి, వట్టికూటి సైదులు గౌడ్, కందుల రంగారావు, వాకా వెంకటేశ్వర రెడ్డి, ఏలూరి హనుమంతరావు, జూలకంటి వెంకట రెడ్డి, మోర్తాల నాగార్జున రెడ్డి, దేవరపల్లి రాఘవ రెడ్డి, మీగడ శ్రీనివాస యాదవ్, వాకదాని కన్నయ్య, లింగా రెడ్డి, సోమా అంకిరెడ్డి, కొండా రామారావు, సతీష్, నెల్లూరి భద్రయ్య, పొంగులేటి యూత్ నాయకులు, పొంగులేటి జన సైనికులు అధిక సంఖ్యలో ఉన్నారు.

### ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటన..

**ఖమ్మం/ పాలేరు, కెరటం న్యూస్:** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పాలేరులోని రూరల్ మండలం ముత్తగూడెంలో జరిగిన ఓ వివాహా వేడుకలో పాల్గొన్నారు. సత్యనారాయణపురంలో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని అభినందనలు తెలిపారు. అదేవిధంగా బుర్హాన్ పురంలో గడ్డం దామోదర్ రెడ్డి భార్య సుజాత ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. శ్రీనివాసనగర్ లో జెల్లా దుర్గమ్మ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎస్.ఆర్. గార్డెన్స్ లో హిజ్రాల సంఘం నాయకురాలు దోమలమేరీ ఆధ్వర్యంలో జరిగిన 'మురిగి మాతా' ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, డాక్టర్ కోటా రాంబాబు, నారపోగు వెంకట్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, మైనారిటీ జిల్లా నాయకులు ఇమామ్ భాయ్, దుంపల రవి కుమార్, బోడా శ్రావణ్ కుమార్, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సూదగాని ఉపేందర్, గునిగంటి రమేష్, మెండె వెంకటేశ్ యాదవ్, యువనేత గోపి, పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను, బందె గోపి, ప్రభాస్, బడిశె హారీష్, రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

### నేడు పాల్వంచలో పర్యటన..

**పాల్వంచ:** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మండలంలో గురువారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం 09.00 గంటల నుంచి సాయంత్రం 05.30గంటల వరకు మండలంలోని పలు గ్రామాలను సందర్శిస్తారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారు. పలు శుభకార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## మీ ప్రకటనలకు

# బెదరం..

(మొదటిపేజీ తరువాయి..)

మరియు డిప్యూటి మేయర్ ఫాతీమా జోహరా, సీనియర్ నాయకులు, తెలంగాణ హజ్ బోర్డ్ కమిటీ డైరెక్టర్, కార్పొరేటర్ షేక్ మక్బూల్, ఖమ్మం సిటీ సెంట్రల్ లైబ్రరీ చైర్మెన్ మహ్మద్ అశ్రిఫ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ జహీర్ అలీ, ఎండి ఖమర్, షౌఖత్ అలి, నగర ప్రధాన కార్యదర్శి ఇషాక్, ఖాసీమ్‌లు అన్నారు. మంగళవారం ఖమ్మ%శీ%లో బారాసా ముస్లీం మైనార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాజుద్దీన్ అద్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.. ముస్లిం మైనార్టీ ప్రజాప్రతినిధులు, పలు కార్పొరేషన్ల చైర్మేన్లు బిజేపి తీరును ఎండగట్టారు... బీజేపి అమిత్ షా ఇటీవల ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ల ను సమాప్త్ చేస్తామని చెప్పిన అంశాన్ని వారు తీవ్రంగా ఖండించారు... ఇండియాలో రిజర్వేషన్ల వ్యవస్థ రాజ్యాంగ ప్రకారం నడుస్తుందని, ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తుందని, మత ప్రాతిపదికన కాదని వారన్నారు.. రంగనాథ్ మిశ్రా కమిషన్, జస్టిస్ సచార్ కమిటీ, అమితాబ్ కుందు కమిటీ ముస్లింల స్థితిగతులు ఎస్సీ, ఎస్టీ దళితుల కన్నా ఎంతో దయనీయంగా, వెనుకబడి ఉన్నాయని చెప్పాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల పర్యటించిన అమిత్ షా. తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని నిధులు ఇచ్చి, ఎంత అభివృద్ధి చేశారో చెప్పకుండా హిందూ ముస్లిం, ఓవైసీ, రిజర్వేషన్ పై మాట్లాడటం కేంద్ర వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడం కోసం ఆడుతున్న మత రాజకియాలేనని అందుకు తామంతా తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిజేపి కపట రాజకీయాలకు తెలంగాణలో చోటు ఇవ్వకుండా బీజేపి కి తగిన గుణపాఠం చెబుదామని వారు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ ముక్తార్ షేక్, ప్రచార కార్యదర్శి షకీన, నగర మైనారిటీ అద్యక్షులు ష%శీ%శుద్దిన్, షాదిఖానా చైర్మెన్ మజీద్, షాధీఖానా డైరెక్టర్లు అబ్దుల్ మజీద్, సలీమ్ అహ్మద్, బీఆర్ఎస్ పార్టీ పలు డివిజన్ల అద్యక్షులు ఇలియాజ్, జానిమియా, సయ్యద్ అఫ్సర్, జాని, యాకూబ్ పాషా, వలి, సీనియర్ నాయకులు అన్వర్, ఫరీద్ ఖాద్రీ, షేక్ తాజుద్దీన్ ఆసిఫ్, శమి, మహ్మద్ ఇజ్హార్, ఇజ్హార్, సాజిద్, దస్తగిరి, ఖాజా, డాక్టర్ ఇశాక్, నాగుల్ షరీఫ్, ఫసి ఖలీల్, వజీర్, ఇమామ్, సైదా, ఖలీల్, ఇమామ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- కలెక్టర్ వీపీ.గౌతమ్**

**ఖమ్మం, ఏప్రిల్ 26-కెరటం న్యూస్:**

జిల్లాలో చేపడుతున్న ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అధికారులతో భూ సేకరణ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ ప్రాజెక్టులు జిల్లాలో చేపట్టినట్లు, వాటి భూ సేకరణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నేషనల్ హైవే ద్వారా ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి, కోదాడ-ఖమ్మం, ఖమ్మం-కురవి రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నట్లు ఆయన అన్నారు. రహదారి విస్తరణ పనులకు ఆటంకాలు కలగకుండా భూ సేకరణ ముందస్తుగా పూర్తిచేయాలన్నారు. కొండపల్లి-కాజీపేట 3వ రైల్వే లైన్ ఏర్పాటుకు భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి 6 మండలాలకు చెందిన 18 గ్రామాల నుండి భూసేకరణ వివిధ దశల్లో ఉన్నట్లు, త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. లంకపల్లి ఆర్ఎన్ఆర్ భూసేకరణ కు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వే ప్రక్రియ ఇంకనూ పూర్తికాని ప్రాజెక్టుల విషయమై బృందాలను పంపి పూర్తి చేయాలన్నారు. కట్టడాలు, చెట్లు తదితరాల మూల్యాంకనం చేసి బాధితులకు నష్టపరిహారం అందించాలన్నారు. సీఏ భూముల అప్పగింత ప్రక్రియ వేగం చేయాలన్నారు. తహశీల్దార్లు తమ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైస్ మిల్లులను తనిఖీ చేయాలని, రైస్ మిల్లులో ధాన్యం అన్లోడ్ అయ్యేలా చూడాలని అన్నారు. తహశీల్దార్లు ప్రతి శనివారం రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటుచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ఇర్రిగేషన్ సిఇ శంకర్ నాయక్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఎస్డిసి దశరథం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత ఎన్నికల పనులు

# సకాలంలో పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సి. పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి. నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బందికి శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరీశీలన, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతి పై జిల్లాల వారీగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినట్స్ ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 01 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అనుమానాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికొట్టె విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందాలను నియమించాలని అన్నారు. గరుడ యాప్ లో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈ.ఆర్.ఓ. లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.6 లక్షల ఇండ్లలో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరో సారి తనిఖీ చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేశారు. ప్రతి శనివారం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటరు జాబితా లో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలు వివరించాలని తెలిపారు. తోలగించినందున ఓట్లను మరో సారి పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దశరథం, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు గౌరవప్రదంగా ఉండాలి

### ఐక్యంగా బి.జె.పి.ని ఓడిద్దాం
### - సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, ఏప్రిల్ 26: కెరటం న్యూస్**

కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న బిజెపి మతోన్మాద రాజకీయాలు చేస్తూ దేశంలో శాంతియుతంగా, సామరస్యంగా వున్న ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, మత ఘర్షణలు సృష్టిస్తూ దేశ సమైక్యతకు భంగం కల్పిస్తూ రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ రాబోయే ఎన్నికల్లో అధికారాన్ని చేపట్టాలని అడ్డగోలు దారులు తొక్కుతూ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న బిజెపి ని ఓడిరచేందుకు వామపక్ష, లౌకిక శక్తులు ఐక్యంగా పోరాడాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ సీట్ల సర్దుబాటు గౌరవప్రదంగా వుంటూ ఐక్యతతో బిజెపి కుట్రలను తిప్పికొట్టే విధంగా పనిచేయాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.విక్రం అధ్యతన జరిగిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన బిజెపి ఏ ఒక్క వాగ్దానం అమలు చేయకుండా కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు యిస్తామని చెప్పి, యింత వరకు అమలు చేయకుండా నిరుద్యోగులకు మొండిచేయి చూపించిందని విమర్శించారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని చెప్పి వాటిని అమలు చేయకుండా మరింతగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటే విధంగా ధరలు పెంచారని అన్నారు. దీని కారణంగా ప్రజల జీవన పరిస్థితులు దుర్భరమవుతున్నాయి. మరోవైపు రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, రాష్ట్రాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయకుండా గవర్నర్ ద్వారా బిల్లు పాసు కాకుండా అడ్డుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి బిజెపి రావాలని అనేక తప్పుడు మార్గాల ద్వారా బిజెపి ప్రయత్నిస్తుందని తెలిపారు. ఇలాంటి సమయంలో బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తుల ఐక్యత చాలా అవసరమని అన్నారు. మత సామరస్యానికి వేదికగా వున్న తెలంగాణ రాష్ట్రంలో పోరాటాలకు స్ఫూర్తిగా వున్న తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చోటివ్వకుండా రాబోయే ఎన్నికల్లో బిజెపిని చిత్తు చిత్తుగా ఓడిరచి గుణపాఠం నేర్పాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకోసం సిపిఎం పార్టీ వామపక్ష పార్టీలు యిప్పటికే జిల్లాలో కృషి చేస్తున్నాయని తెలిపారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలు బిఆర్ఎస్ పార్టీతో సమగ్రంగా చర్చించి సీట్ల సర్దుబాటు ఉంటుందని నున్నా తెలిపారు. సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీలు చర్చలు చేసి పార్టీ బలమైన అసెంబ్లీ నియోజకవర్గాలు పోటీచేస్తామని సర్దుబాటులో ఏ పార్టీ ఎక్కడ నుండి పోటీ చేసినా, ఐక్యంగా ముందుకు పోతామని నున్నా తెలిపారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ శక్తులకు ఖమ్మం జిల్లాలో తగిన గుణపాఠం జిల్లా ప్రజలు చెబుతారని నున్నా నాగేశ్వరరావు అన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఎం.ఎ.జబ్బార్, దొంగల తిరుపతిరావు నాయకులు ఎస్.కె.వి.ఎ. మీరా, పార్టీ మండల కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ సీనియర్ నేత పువ్వాడకు తమ్మినేని పరామర్శ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారిని బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీ తమ్మినేని వీరభద్రం, సిపిఎం పార్టీ నేత పోతినేని సుదర్శన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు తిరిగి పువ్వాడ ఆరోగ్యం కుదుట పడడంపై తమ్మినేని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రస్తుత రాష్ట్ర, జిల్లా రాజకీయ పరిణామాలు వామపక్షాల ఐక్యత మరియు ఇతర రాజకీయ అంశాలపై పువ్వాడతో సీపీఎం నేతలు చర్చించారు. పువ్వాడతోనే తన తనయుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో వారితో పాటు ఉన్నారు.

## వ్యవసాయ కార్మికుల మృతి దురదృష్టకరం

**మృతులకు ఎంపీ నామ సంతాపం**

**కుటుంబాలకు సానుభూతి**

**క్షతగాత్రులకు మెరుగైన చికిత్స**

**క్షతగాత్రులంతా త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్ష**



**ఖమ్మం, ఏప్రిల్ 26, కెరటం న్యూస్**

ఏన్కూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కల్లూరుకు చెందిన ఇద్దరు మహిళా వ్యవసాయ కార్మికులు మృతి చెందడం అత్యంత బాధాకరం, దురదృష్టకరమని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మృతులకు సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.మహిళా వ్యవసాయ కార్మికులు మిర్చి పనుల కోసం ఆటోలో వెళ్తూ ప్రమాదానికి గురికావడం తనను ఎంతగానో కదిలించిందని అన్నారు. గాయపడిన వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని అన్నారు. క్షతగాత్రులంతా త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి ఇంటికి చేరుకుంటారని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు.



## మొక్కజొన్న రైతులను ఆదుకోండి : దొండపాటి

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న పంట రైతుల ఇంటికి వచ్చి పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి దళారుల పాలు కాకుండా మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని బుధవారం ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ మధుసూదన్ రావుకి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారస్తులు మొక్కజొన్న పంటను అతి తక్కువ ధరలకు అడుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ రెండు రోజుల్లో అకాల వర్షాలు పడితే కళ్ళలో ఉన్న మొక్కజొన్న పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు వివరించారు తక్షణమే ప్రభుత్వంతో మాట్లాడి ఖమ్మం జిల్లా ఉన్న మొక్కజొన్న పంటను త్వరగా కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి తరపున ప్రభుత్వాన్ని కోరారు.

## మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి



**యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా వేయాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ముదిగొండ, కెరటం న్యూస్**

రబీ సీజన్లో పండిన మొక్కజొన్నలు ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని, మూడోవ సారి అకాల వర్షాలు వడగండ్ల వానతో దెబ్బ తిన్న పంటలను యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా వేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మచ్చా వీరయ్య భవన్లో కందుల భాస్కరరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం ను నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు గత గత నెల రోజుల్లో 2600 రూపాయలు నుంచి 1600 రూపాయలకు మొక్కజొన్నల ధర బహిరంగ మార్కెట్లో తగ్గిపోయిందని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 1960 రూపాయల కంటే ధర తగ్గిన ప్రభుత్వం మార్క్ పెయిడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయకుండా వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో వరుసగా మూడోసారి వర్షాలు వచ్చి పంటలు దెబ్బతిన్నాయని యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం సర్వే చేసి రైతులకు పరిహారం అందించాలని కోరారు గత సర్వేలో రైతుల పంట సంపూర్ణంగా సర్వే చేయకుండా అధికారులు రైతులకు అన్యాయం చేశారని అలాంటి తప్పిదాలను సరిదిద్దాలని లేకపోతే రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్ మండల కార్యదర్శి కొల్లేటి ఉపేందర్ నరసింహారావు అంజయ్య వెంకన్న శ్రీనివాసరావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావుని పరామర్శించిన ఎంపి కేశవరావు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



బీఆర్ఎస్ నేత, ఎంపి కె కేశవ రావు బుదవారం సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వర రావుని హైదరాబాద్ లోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో కలిసారు. ఈ సందర్భం గా వారి ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసు కున్నారు. తమ పాత అనుభవాలను పంచుకుని కాసేపు సరదాగా గడిపారు. పూర్తిగా కోలుకోవాలని తిరిగి మళ్లీ పార్టీలో చలాకిగా తమ పార్టీ కార్యకలాపాల్లో బిజీగా ఉండాలని ఆకాంక్షించారు.

# 2023 మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

## సీఐటీయూ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ని వాడవాడలా గ్రామస్థాయిలో ఘనంగా నిర్వహించాలని ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రతిబింబించే పద్ధతుల్లో సిఐటియు ఆధ్వర్యంలో వారం రోజులు వారోత్సవాల పేరుతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. స్థానిక మంచి కంటి భవనంలో సిఐటియు ఖమ్మం జిల్లా వర్క్ షాప్ ని జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్ షాప్ లో పాలడుగు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మికవర్గ ఐక్యతకు సంకేతమని కార్మికవర్గ చైతన్యానికి ప్రతి రూపమని శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాది గొంతుకలు ఒక్కటైన కాలానికి నిలువెత్తు సాక్ష్యం. ఎనిమిది గంటల పనిదినం, కార్మిక హక్కులకు ప్రాణత్యాగాలకు నినదించిన మహోజ్వల ఘట్టం. కార్మికుల రక్తతర్పణతో చరిత్ర లిఖించబడింది. అదే 'మేడే'. 1886 మే 1న అమెరికా చికాగో నగరంలోని హే-మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాది మంది కార్మికుల ప్రదర్శన చేస్తుంటే ఆనాటి పాలక వర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శనకా రులపై విచక్షణా రహితంగా జరిపిన కాల్పులలో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. ఒక పోలీసును హత్య చేశారనే నిరాధార అభియోగంతో కార్మిక నాయకులను ఉరి తీశారు. ఆ కార్మిక వీరులను ఉరి తీసినా ఆ అగ్నిజ్వాలలు అంతరించలేదు. ఆ పోరాటంలో చికాగో అమరులు గర్జించిన 'ప్రపంచ కార్మికులారా! ఏకంకండి'. అనే నినాదం విశ్వవ్యాప్తంగా మారుమ్రోగి శ్రామిక చైతన్యాన్ని రగుల్కొల్పింది. ఈ శ్రామికవర్గ విజయమానికి చిహ్నంగా 8 గంటల పని దినం చట్టబద్ధం చేయ బడింది. అదే అంతర్జాతీయ కార్మిక దినోత్స వానికి అంకురార్పణ అయ్యిందని వారు తెలిపా రు. 1890 మే 1వ తేదీన అమెరికా కార్మిక సంస్థ (ఎ.ఎఫ్.ఎల్) ప్రతి ఏటా మే 1న అంతర్జా తీయ కార్మిక దినోత్సవాన్ని జరపాలని పిలుపు నిచ్చింది. భారతదేశంలో 1920లో కార్మిక సంఘం ఏర్పాటుతో అనాటి నుండి "మేడే" అప్రతిహతంగా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో 2023 మే1 నుండి 7వ తేదీ వరకు "మేడే"ని వారోత్సవంగా జరపాలని వారు పిలుపునిచ్చారు.

మోడీ పాలనలో గత 9 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారు. యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారు. కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయ స్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని వారు విమర్శించారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి. భారతదేశంలో కార్మికులు రోజుకి 521 నిమిషాలు, వారానికి 60 గంటల 47 నిమిషాల పాటు ఉత్పత్తి ప్రక్రియలో పని చేస్తున్నారు. మేడే అమరవీరుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న హక్కులను, చట్టాలను కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం బలి ఇస్తున్నారు. "మేడే" స్ఫూర్తికి బిజెపి ప్రభుత్వం తూట్లుపోడుస్తున్నదని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే. వెంకటేష్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎర్ర శ్రీకాంత్, వై విక్రమ్, బండారు యాకయ్య ,సిహెచ్ విటల్, పి.మోహన్ రావు, పి.రమ్య, జె.ఉపేందర్, శీలం నరసింహారావు, ముదాం శ్రీను, తిరుమల చారి, ప్రసాద్, బి.కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తి బి ఎస్ జగ్ జీవన్ కుమార్ గారిని కలిసిన ప్రముఖ న్యాయవాది డా. మద్ది శ్రీనివాస్ రెడ్డి

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గా నూతన బాధ్యతలు స్వీకరించిన బి. ఎస్ జగ్ జీవన్ కుమార్ గారిని, ఖమ్మం కోర్టు లో, మర్యాదపూర్వకముగా కలిసి, పుష్ప గుచ్ఛం అందజేసిన ప్రముఖ న్యాయవాది, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. మద్ది శ్రీనివాస్ రెడ్డి. న్యాయమూర్తి గారు నల్గొండ జిల్లా కోర్ట్ నుంచి బదిలీ పై వచ్చి, ఖమ్మం జిల్లా కోర్ట్ లో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమములో సీనియర్ న్యాయవాదులు వంజాకు లక్ష్మి నారాయణరావు, ఉబ్బన రామ కృష్ణ, మామిడి హనుమంత రావు, దూళిపాల నాగేశ్వరావు, యాకుబ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు



## సిపిఎం సానుభూతిపరుడు మోహన్ రెడ్డి మృతి

### నివాళులర్పించిన నున్నా, బండి

**ఖమ్మం రూరల్ , కెరటం న్యూస్**

మండలంలోని ఏదులాపురం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు మామి0డ్ల మోహన్ రెడ్డి (75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. మోహన్ రెడ్డి మృతదేహంపై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ మోహన్ రెడ్డి సిపిఎం పార్టీ పట్ల ఎనలేని ప్రేమ కలిగి ఉండేవాడని గుర్తు చేశారు. మృతునికి భార్య,ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మోహన్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు మామి0డ్ల సంజీవరెడ్డి,సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య,తోట పెద్ద వెంకటరెడ్డి,దుండిగల వెంకటేశ్వర్లు, నంది గామ కృష్ణ, నాయకులు మామిండ్ల విష్ణువర్ధన్ రెడ్డి, మామిండ్ల రామచంద్రారెడ్డి, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ఏపూరి మల్సూర్, మామి0డ్ల చిన్న రామిరెడ్డి, మోహన్ రెడ్డి, పొన్నెకంటి అనీష్,మధు రెడ్డి ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 కూలి ఇవ్వాలి



**రఘునాధపాలెం, కెరటం న్యూస్**

ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి, రూ.600/ రోజు కూలీ ఇవ్వాలనీ, యితర సమస్యలు పరిష్కరించాలని రఘునాధపాలెం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి గారికి (ఎంపిడిఓ) అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్ )ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఏఐపీకెఎంఎస్ ఖమ్మం జిల్లా నాయకులు ఆవుల మంగతాయి,ఖమ్మం డివిజన్ కార్యదర్శి కేళోత్ పాపారావులు మాట్లాడుతూ,మండలం లో అర్హులైన వారందరికీ పనులు కల్పం చాలనీ, 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజుకు రూ. 600 కనీసవేతనం యివ్వాలనీ, పని ప్రాంతంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా, టెంట్ (నీడ)ని ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్స్ అందరికీ యివ్వాలనీ, కొలతలు లేకుండా చట్ట ప్రకారం, వేతనాలు వారం, వారం ఇవ్వాలనీ, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ పనులు లేక దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని అందరికీ పనులు కల్పించి వలసలు నివారించాలని, దరఖాస్తు చేసుకున్న 15రోజులలో పని కల్పించని ఎడల నిరుద్యోగభృతి యివ్వాలని, వారు కోరారు. చట్టప్రకారం వారికి జీవిత భీమా ప్రీమియం ప్రభుత్వం చెల్లించాలని,నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం రద్దు చేయాలని, ఓట్లు వ్యవస్థను పునరుద్ధరించాలని, పనులు చేయుటకు పనిముట్లు, పార , గడ్డ పార ,ప్రభుత్వమే సమకూర్చాలనీ వారు డిమాండ్ చేశారు. వారంలో శనివారం పే స్లిప్పులు ఇవ్వాలని , పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగితే, మరణించినట్లయితే కనీసం రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియాయివ్వాలని పనులు జరుగుతున్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే, అనుకోకుండా ప్రమాదానికి గురైనా ప్రభుత్వం వైద్య సౌకర్యం కల్పించాలనీ, కోలుకునే వరకు వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు . ఈ ప్రతినిధి బృందంలో ఆవుల మంగతాయి ఏఐపీకెఎంఎస్ జిల్లా నాయకులు, కేళోత్ లక్ష్మణ్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి, కేళోతు పాపారావు కార్యదర్శి ఏఐపికేఎంఎస్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ,నాయకులు కూరాకుల నరసయ్య, నాగంసూర్య నారాయణ, ఎర్రసంగి వెంకట్రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ఎంసెట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

### ఉస్మానియా డీన్,యూజీసీ అఫైర్స్ ప్రో: మల్లేశం,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్, నీట్ పరీక్ష ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని,ఉస్మానియా యూనివర్సిటీ యూజీసీ అఫైర్స్ డీన్ ప్రో: మల్లేశం అన్నారు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ నానో జూనియర్ కళాశాలలో పేపర్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రో : మల్లేశం మాట్లడుతూ విద్యార్థులలో పరీక్షలు అంటే భయం పోగొట్టానికి ,ఎంసెట్ పరీక్షలో ఎలా రాణించేందుకు ఈ పరీక్ష ఉపయోగ పడుతుందని అన్నారు. దీనిని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల అవగాహన కోసం ఎస్ఎఫ్ఐ ఇలాంటి టెస్టులు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘాని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ గత 18 సంవత్సరాల నుండి చుక్కా రామయ్య గారి పరివేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ టెస్టు నిర్వహిస్తున్నామని ఈ టెస్టులో రాణించిన విద్యార్థులు పబ్లిక్ పరీక్ష లో సైతం మంచి ర్యాంకులు పొందుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలని ఈ టెస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నానో కళాశాల చైర్మన్ కృష్ణ చైతన్య మాట్లడుతూ విద్యార్థుల అవగాహన కోసం ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి, సహాయ కార్యదర్శి దామెర కిరణ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు లెనిన్ గువేరా, కె.అశోక్ రెడ్డి, జిల్లా నాయకులు స్టాలిన్, శివ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తడిచిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తాం : పల్లా

**పాలేరు నియోజకవర్గ రైతులకు రాష్ట్ర రైతు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి హామీ**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచనతో పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని కలిసిన నాయకులు. రైతులు పాలేరు నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు పండించిన ధాన్యం తడిచిపోయింది.మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆయన సూచన మేరకు వివిధ మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఈరోజు హైదరాబాద్ వెళ్లి రాష్ట్ర రైతు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లారు. తక్షణమే రాజేశ్వర్ రెడ్డి గారు ధాన్యం కొనుగోలు విషయం పై పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ కి, కార్యదర్శి కి తెలియజేశారు.



వెంటనే వారు తడిచిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాలని మిల్లర్లు సహకరించకుంటే వారిపై చర్యలు తీసుకోవాలని ఖమ్మం సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. అవసరమైతే ధాన్యాన్ని సివిల్ సప్లై అధికారులే కొనుగోలు చేసి స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని సూచించారు.అధికారులు స్టాక్ పెట్టాలని సూచించారు తమ సమస్యను విని వెంటనే పరిష్కరించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారికిలి రైతులు కృతజ్ఞతలు తెలిపారు...ఈ కార్యక్రమంలో లిడీసీసీబీ డైరెక్టర్ లు ఇంటూరి శేఖర్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగ బండి శ్రీనివాసరావు చావా వేణు, కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య,ఆసిఫ్ పాషా, రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, నెలకొండపల్లి మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య రూరల్ జడ్పీటీసీ వర ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి ,మండల రైతు సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, తిరుమలపాలెం ఎంపీపీ బోడ మంగలాల్, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదిరెడ్డి. సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి నాయకులు మరికంటి రేణుబాబు. అనగాని నరసింహారావు. పలువురు రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ముదిగొండ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు పై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, ఏప్రిల్ 26: కెరటం న్యూస్**

ముదిగొండ మండల వెలుగు ఏపీఎం పై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుల దురహంకారంతో ఊగిపోవడాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిరచారు. వెంటనే పోలీసులు రమేష్ పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీఎం చిన్న వెంకటేశ్వర్లు గత పది ఏండ్లుగా మండలంలో మంచి సర్వీస్ అందిస్తున్నారని కేవలం దళితుడు కావడం వలన సాక్షాత్తు పోలీసుల ముందే ఏపీఎంను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు బట్టలూడదీసి కొడతామని బూతు పురాణాన్ని ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిరచారు. మండల పోలీస్ అధికారి ముందే ప్రభుత్వ అధికారిని బట్టలు ఊడదీసి కొడతాను అనటం దారుణం సంఘటన అని అన్నారు. ఏపీఎంకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటన విడుదల చేశారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి, వాటిని పరిష్కారించాలి కానీ ఇలా కులాల పేరుతో అధికారులను దుర్భాషలాడటం, దూషించడం మంచిది కాదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీసులను, జిల్లా అధికారులను తన ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పాలడుగు భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్.ప్రకాష్, టి.యస్.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు ఉన్న పరీక్షలకు వేర్వేరు తేదీలలో పరీక్షలు నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఈ నెల 30 వ తేదీన ఒకేరోజు 4 పరీక్షలు ఉన్నాయని వాటిని వేర్వేరు తేదీలలో నిర్వహించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాని కోరుతుంది. ఈ నెల సివిల్ కానిస్టేబుల్, జూనియర్ లైన్ మెన్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షలు ఒకే తేదీలలో ఉన్నాయని విద్యార్థులు ఒక్కటి కంటే ఎక్కువ పరీక్షలు అప్లై చేశారని ఎదో ఒక్క పరీక్ష రాస్తే మిగతా పరీక్షలు నష్టపోతారని అందుకే ఈ పరీక్ష తేదీలు మార్చలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. పరీక్షలు తేదీలు నిర్ణయంలో రిక్రూట్మెంట్ బోర్డ్స్ సమన్వయ లోపం కనిపిస్తుంది అని అన్నారు. నిరుద్యోగులకు ఆటంకం లేకుండా పరీక్ష తేదీలను మార్చలని ఎస్ఎఫ్ఐ కోరుతోంది

# విద్యుత్ ఆర్టిజన్ కార్మికుల సమ్మెకు ఐఎఫ్‌టియు మద్దతు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రత్యేక తెలంగాణ రాకముందు నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాంటాక్ట్ సిస్టం రద్దు చేస్తానని మాట్లాడారు, తీరా అధికారం వచ్చిన తర్వాత నేటికీ 23,000 మంది విద్యుత్ కాంట్రాక్టు వర్కర్స్ లను పెర్మనెంట్ చేయలేదు. ఒకే రకమైన పనికి రెండు రకాల వేతనాలు, ఎక్కువ, తక్కువ ఇవ్వరాదన్న ,సుప్రీంకోర్టు తీర్పును కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణం అని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న తీర్పును కూడా పాలకులు అమలు చేయకపోవడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. గతంలో కార్మికుల పోరాట ఫలితంగా కాంట్రాక్ట్ వర్కర్లను ఆర్టిజన్లుగా మార్చారు. వాస్తవానికి ఆర్టిజన్లు లకు రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే సర్వీస్ రూల్స్ వర్తించకపోవడం జరుగుతుంది. నేటి ప్రభుత్వం కేవలం ఏడు శాతం ఫిట్మెంట్ను అమలు చేసి చేతులు దులుపుకోవడం జరిగింది. దీనికి పర్మనెంట్ కార్మిక సంఘాలన్నీ మద్దతు తెలియజేస్తూ, అగ్రిమెంట్ చేస్తూ సమ్మెలోకి పోమని ఒప్పందం చేసుకోవడం జరిగింది. 23,000 మంది ఆర్టిజన్లకు ఈ ఒప్పందం వలన ప్రయోజనం లేదు 10, 15 వేలపైన ఏడు శాతం ఫిట్మెంట్ ఏం ప్రయోజనం నెరవేర్చదు .పర్మనెంట్ ఉద్యోగులకు అందుతున్న వేతనాల పైన ఫిట్మెంట్ అధికంగానే వస్తుంది. నేడు ఆర్టిజన్లు కోరుతున్న విషయం ఏడు శాతం ఫిట్మెంట్ అంగీకరించాలంటే మమ్మల్ని కూడా రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించినచో, ఏడు శాతం ఫిట్మెంట్ కూడా రెడీగా ఉన్నాం అని ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికులు తలపెట్టిన సమ్మెకు 1104,327 మరియు ఇతర టిఆర్ఎస్కే లు దూరంగా ఉండడం సరైనది కాదు. అలాగే ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ లో పని చేస్తున్న మరియు బిల్ రీడర్ను లను కూడా విద్యుత్ రంగా ఉద్యోగులుగానే గుర్తించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వము ఈ సమ్మె పైన ఉక్కు పాదం మోపడానికి ,ఎస్మా ప్రయోగిస్తామని ,ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ప్రకటించడం సిగ్గుచేటైన విషయం.ఇది ఈ ప్రభుత్వం యొక్క నిర్బంధ చర్యలకు పరాకాష్ట. ఈ బెదిరింపులను తీవ్రంగా ఖండిస్తున్నాం.2023 మార్చిలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్ కార్మికుల సమ్మెపై ఇస్మాప్రయోగిస్తామని బెదిరించిన లక్ష మంది కార్మికులు సమ్మె చేసి విజయం సాధించారు. అలాంటి చైతన్యంతో ఉద్యమించాలని మీ సమ్మెకు మా ఐ ఎఫ్ టి యు సంపూర్ణ మద్దతుని తెలియజేస్తుంది.

# బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గులాబీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

**కేసీఆర్ నాయకత్వాన ముందుకు సాగుతుండడం మన పూర్వజన్మ సుకృతం**

**దేశమిప్పుడు కేసీఆర్ వైపు చూస్తున్నది,**

**బీఆర్ఎస్ బలమైన రాజకీయ శక్తిగా అవతరించనున్నది**

**కేసీఆర్ ప్రధాన భూమిక పోషించడం,దేశ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రం మారిపోవడం తథ్యం**

**:ఎంపీ రవిచంద్ర**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ వ్యవస్థాపకులు, ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజాప్రతినిధులు, గులాబీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనితర సాధ్యమనుకున్న రాష్ట్రాన్ని సాకారం చేయడమే కాక, దానిని గొప్పగా అభివృద్ధి చేసిన,చేస్తున్న కేసీఆర్ మహా నేత అని, వారి నాయకత్వాన ముందుకు సాగుతుండడం మన పూర్వజన్మ సుకృతం అన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు బీడువారిన మన భూములు, బోసిపోయిన మన గ్రామాలిప్పుడు పచ్చదనంతో కళకళలా డుతుండడం మన కండ్ల ముందున్న సత్యమని ఒక ప్రకటనలో రవిచంద్ర పేర్కొన్నారు.తాగేందుకు గుక్కెడు నీళ్లు దొరకకపోవడమనేది గతమని, కేసీఆర్ ఆలోచనలు, ముందుచూపు, కార్యదీక్షతో ప్రజలందరికి శుద్ధిచేసిన నీళ్లు ఉచితంగా అందుతున్నాయన్నారు. ప్రభుత్వం తీసుకున్న సానుకూల విధానాలు, మంత్రి కేటీఆర్ కృషితో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలి రావడంతో హైదరాబాద్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. దీంతో,ఐటీ, ఫార్మా, ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్,టెక్స్ టైల్స్, ఎయిరోస్పేస్ రంగాలు దూసుకుపోతున్నాయని, సుమారు 9లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.అదేవిధంగా సంక్షేమ పథకాలు కూడా విజయవంతంగా అమలవుతుండడం, శాంతిభద్రతలు సజావు ఉండడంతో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో గౌరవప్రదంగా జీవిస్తున్నారని రవిచంద్ర చెప్పారు.తెలంగాణ మాదిరిగానే దేశం కూడా సుభిక్షంగా ఉండాలనే దృఢ సంకల్పంతో బీఆర్ఎస్ ను నెలకొల్పడంతో యావత్ దేశమిప్పుడు మహానేత కేసీఆర్ వైపు చూస్తున్నదని, వారి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వద్దిరాజు పేర్కొన్నారు.బీఆర్ఎస్ బలమైన శక్తిగా అవతరించడం, కేసీఆర్ ప్రధాన భూమిక పోషించడం..దేశ రాజకీయ, ఆర్థిక ముఖచిత్రం మారిపోవడం తథ్యం అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.

